SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 07 సంచిక : 352 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | శుక్రవారం 06-03-2026

## మండలి చైర్మన్‌పై మంత్రులు, టీడీపీ ఎమ్మెల్సీల ప్రవర్తన అవమానకరం



- మంత్రి అచ్చెన్నాయుడిని బర్తరఫ్ చేయాలి
- శాసనమండలిలో బుధవారం చోటుచేసుకున్న ఘటనల కారణంగా ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజుగా నిలిచిపోతుందని వైఎస్సార్‌సీపీ నేతలు మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి మేరుగు నాగార్జున, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు ఆవేదన వ్యక్తం చేశారు.
- శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు పట్ల మంత్రులు, టీడీపీ సభ్యులు అమానవీయంగా, అవమానకరంగా ప్రవర్తించారని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో మండిపడ్డారు.

అమరావతి: శాసనమండలిలో బుధవారం చోటుచేసుకున్న ఘటనల కారణంగా ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజుగా నిలిచిపోతుందని వైఎస్సార్‌సీపీ నేతలు మండలిలో ప్రతిపక్ష నేత మిగతా 2లో

## ఆయన చేసిన పాపాలే శాపంగా మారాయి



- జగన్ హయాంలో నిజాలను తొక్కిపెట్టే ప్రయత్నం జరిగింది: ఆనం రామనారాయణరెడ్డి
- ఏపీ శాసనమండలిలో తిరుమల లడ్డూ అంశంపై చర్చ సందర్భంగా గందరగోళం
- చైర్మన్ పోడియంను చుట్టుముట్టి నినాదాలు చేసిన వైసీపీ సభ్యులు
- సభను రేపటికి వాయిదా వేసిన మండలి చైర్మన్

వైఎస్ జగన్ చేసిన పాపాలే ఆ పార్టీ నేతలకు శాపంగా మారాయని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి అన్నారు.తిరుమల మిగతా 2లో

- ఇప్పుడు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అని వివరణ
- పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం
- గత ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖలో భారీ కుంభకోణం
- పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పిస్తూ నిర్ణయం
- టీనేజ్ ప్రెగ్నెన్సీలపై అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి ఆవేదన
- టీనేజ్ ప్రెగ్నెన్సీ లపై అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు.
- రాష్ట్రంలో టీనేజ్ ప్రెగ్నెన్సీలు 8.8 శాతం ఉన్నాయని, కనీసం 3 శాతానికైనా తగ్గించాలని చెప్పారు
- ఇప్పటికు కూటమి ప్రభుత్వం ఫ్యామిలీ ప్లానింగ్‌కు ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు.
- ఇప్పుడు పాపులేషన్ మేనేజ్ మెంట్ పై దృష్టి పెట్టాలని సూచించారు.

## రాష్ట్రంలో టీనేజీ ప్రెగ్నెన్సీలు
# 8.8 శాతం ఉన్నాయి

**అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రసంగం**

**20 నెలల్లో 6.28 లక్షల ఉద్యోగాలు కల్పించాం: సీఎం చంద్రబాబు**

**ఏపీకి క్యూ కడుతున్న ప్రపంచ స్థాయి సంస్థలు**

**గత పాలనలో పారిశ్రామిక విధ్వంసం..**



టీనేజ్ ప్రెగ్నెన్సీ లపై అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో టీనేజ్ ప్రెగ్నెన్సీలు 8.8 శాతం ఉన్నాయని, కనీసం 3 శాతానికైనా తగ్గించాలని చెప్పారు. ఇప్పటికు కూటమి ప్రభుత్వం ఫ్యామిలీ ప్లానింగ్‌కు ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. ఇప్పుడు పాపులేషన్ మేనేజ్ మెంట్ పై దృష్టి పెట్టాలని సూచించారు. ఇందుకు కోసం ప్రత్యేకమైన పాలసీనీ అందుబాటులోకి తీసుకొస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.పాపులేషన్ మేనేజ్ మెంట్‌పై 30 రోజుల పాటు ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తామని తెలిపారు. ప్రస్తుతం చాలా దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరిగిందని చెప్పారు. మిగతా 2లో

## కొండచరియలు విరిగిపడి 200 మంది దుర్మరణం



- కాంగో దేశంలో భారీ విషాదం చోటుచేసుకుంది.
- తూర్పు కాంగోలోని నార్త్ కివు
- ప్రావిన్స్ లో ఉన్న రుబాయా కోల్టన్ మైనింగ్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి 200 మందికి పైగా మరణించారు.

కాంగో దేశంలో భారీ విషాదం చోటుచేసుకుంది. తూర్పు కాంగోలోని నార్త్ కివు ప్రావిన్స్ లో ఉన్న రుబాయా కోల్టన్ మైనింగ్ ప్రాంతంలో కొండచరియలు మిగతా 2లో

## ఇరాన్ ఇప్పుడు రెండు యుద్ధాలు ఎదుర్కొంటోంది



భారత్, చైనాలు గ్లోబల్ పవర్స్ కాకుండా అమెరికా కుట్ర చేస్తోందన్న ఇరాన్ ఎంబసీ ప్రతినిధి ఇలాహి

తన ఆధిపత్యాన్ని నిలుపుకోవడానికే ప్రపంచ ఘర్షణలన్న ఆరోపణ

అమెరికా ఆపితే తాము కూడా ఘర్షణను ఆపుతామని వెల్లడి

సైనిక యుద్ధంతో పాటు ఫేక్ న్యూస్ యుద్ధాన్ని ఎదుర్కొంటున్నామని వ్యాఖ్య

ఇరాన్ ప్రస్తుతం రెండు యుద్ధాలను ఎదుర్కొంటోందంటూ ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయ ప్రతినిధి అబ్దుల్ మజీద్ హకీమ్ ఇలాహి (ఖమేనీ ప్రతినిధి) కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## మమ్మల్ని యుద్ధంలోకి లాగొద్దు



ఇరాన్‌పై యుద్ధం ప్రకటిస్తున్న వారి లక్ష్యాల్లో స్పష్టత లేదన్న పెడ్రో సాంచెజ్

ఇలాంటి రక్తపాతాన్ని స్పెయిన్ ఎన్నడూ కోరుకోలేదని వ్యాఖ్య

మధ్యప్రాచ్యంలో ముదురుతున్న యుద్ధ సెగలు ఇప్పుడు అంతర్జాతీయ మిగతా 2లో

## డాక్టర్ దీపిక మృతిపై
# జ్యుడిషియల్ విచారణ జరపాలి

**ఇవి అడ్రస్ లేని కంపెనీలా?: మంత్రి నారా లోకేశ్**

- సచివాలయంలో సీఎం చంద్రబాబు, మంత్రులను కలిసిన కుటుంబ సభ్యులు
- తోటి విద్యార్థులపై అనుమానాలున్నాయని ఆరోపణ
- పోస్టుమార్టం నివేదిక ఆలస్యంపై తండ్రి అసంతృప్తి
- రూ.50 లక్షల పరిహారంతో ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి
- రాబోయే ఐదేళ్లలో కేవలం ఐటీ రంగంలోనే 5 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యమన్న లోకేశ్



విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో ఎనస్థీషియా పీజీ విద్యార్థిని బత్తుల దీపిక అనుమానాస్పద మృతి కేసులో నిష్పక్షపాత దర్యాప్తు జరిపించాలని మిగతా 2లో

## ఈ కాలం బిహార్ చరిత్రలో సువర్ణ అధ్యాయంగా నిలుస్తుంది.



నామినేషన్ దాఖలు చేశారు..

నితీశ్ ఇకపై..: అమిత్ షా

నితీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా పదవిలో ఉన్న కాలాన్ని ఆ రాష్ట్ర చరిత్రలో "సువర్ణ అధ్యాయం"గా కేంద్ర మంత్రి అమిత్ షా అభివర్ణించారు.

నితీశ్ జాతీయ రాజకీయాల్లోకి తిరిగి రావడాన్ని అమిత్ షా స్వాగతించారు.

నితీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా పదవిలో ఉన్న కాలాన్ని ఆ రాష్ట్ర చరిత్రలో "సువర్ణ అధ్యాయం"గా మిగతా 2లో

## ఎర్రబుక్‌లు, పిచ్చిబుక్‌లు
# మమ్మల్ని ఏమీ చేయలేవు: అంబటి


**అది ఒక కులంపై మరో కులం చేసిన దాడి**

కాపు నేతల సమావేశంలో అంబటి రాంబాబు

కరణం ధర్మశ్రీ నివాసంలో కాపు నేతల బ్రేక్ ఫాస్ట్ మీటింగ్

తన ఇంటిపై దాడిని చంద్రబాబు, లోకేశ్ పర్యవేక్షించారన్న అంబటి

ఎర్ర బుక్కులకు భయపడేది లేదని వ్యాఖ్య



విశాఖపట్నంలో జరిగిన ఉమ్మడి విశాఖ జిల్లా వైసీపీ కాపు నేతల కీలక సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి అంబటి రాంబాబు, కూటమి ప్రభుత్వంపై ముఖ్యంగా మిగతా 2లో

## మండలి చైర్మన్‌ను అవమానించడం దారుణం



- అధికార పక్ష సభ్యుల అనైతిక ప్రవర్తన
- అచ్చెన్నాయుడిపై చర్య తీసుకోవాలి
- రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న మండలి చైర్మన్‌కి మతం, పార్టీ ఆపాదిస్తూ మాట్లాడిన సీనియర్ మంత్రి అచ్చెన్నాయుడు తక్షణం తన పదవికి రాజీనామా చేయాలని, సభలో అడుగుపెట్టకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయనపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. మిగతా 2లో

సీఎం చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆగ్రహం

టీటీడీ నిర్వహణలో చంద్రబాబు సర్కార్ తీరును ఎండగడుతూ 'ఎక్స్'లో వైఎస్ జగన్ పోస్టు

టీటీడీ చైర్మన్ పదవిలో నిష్కళంక వ్యక్తిత్వం, అచంచల భక్తి, నిబద్ధత, నిష్ట కలిగిన వారే ఉండాలి

పవిత్రమైన స్థానాన్ని చంద్రబాబు స్వార్థ రాజకీయాలకు వేదికగా మార్చారు.. తెలిసి కూడా.. ఆరోపణలున్న వ్యక్తినే టీటీడీ చైర్మన్‌గా నియమించారు

కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవం తిరుమల శ్రీవారి దేవస్థానం నిర్వహణ అత్యంత పవిత్రమైన బాధ్యతని.. సీఎం చంద్రబాబు తన స్వార్థ రాజకీయాల కోసం టీటీడీ ప్రతిష్టను దెబ్బతీశారని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలిసి కూడా ఆరోపణలున్న వ్యక్తినే టీటీడీ చైర్మన్‌గా నియమించి ఆలయ ప్రతిష్ట, పవిత్రతను చంద్రబాబు కాలరాశారని ధ్వజమెత్తారు.

చంద్రబాబు హయాంలోనే టీటీడీ ల్యాబ్ నాణ్యత లేదంటూ తిరస్కరించిన నెయ్యి ట్యాంకర్లు తిరిగి టీటీడీకి రావడం.. రిజెక్ట్ చేసిన వాటిని అంగీకరించి, అనుమతించడం.. తిరుమల లడ్డూ తయారీలో వాడడం.. ఇదే విషయాన్ని సీబీఐ సిట్ ఛార్జిషీట్‌లో స్పష్టం చేయడం ఆందోళనకరమన్నారు.

## దేవుడిపై భక్తి ఉన్నవారు
# ఇలా చేస్తారా?

**బాబుపై వైఎస్ జగన్ ఆగ్రహం**

**ఆలయ ప్రతిష్ట, పవిత్రతను కాలరాశారు..**

**దేవుడిపై బాబుకు భక్తి, శ్రద్ధ, భయం లేదు**



చంద్రబాబు హయాంలోనే టీటీడీ ల్యాబ్ నాణ్యత లేదంటూ తిరస్కరించిన నెయ్యి ట్యాంకర్లు తిరిగి టీటీడీకి రావడం.. రిజెక్ట్ చేసిన వాటిని అంగీకరించి, అనుమతించడం.. తిరుమల లడ్డూ తయారీలో వాడడం.. ఇదే విషయాన్ని సీబీఐ సిట్ ఛార్జిషీట్‌లో స్పష్టం చేయడం ఆందోళనకరమన్నారు.

కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవం తిరుమల శ్రీవారి దేవస్థానం నిర్వహణ అత్యంత పవిత్రమైన బాధ్యతని.. సీఎం చంద్రబాబు తన స్వార్థ రాజకీయాల కోసం టీటీడీ ప్రతిష్టను దెబ్బతీశారని మిగతా 2లో

## వైసీపీ ఎమ్మెల్యేల తీరుపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు సీరియస్



- ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో వైసీపీ ఎమ్మెల్యేలు పాల్గొనడం లేదు.
- ఈ వ్యవహారంపై స్పీకర్ అయ్యన్న పాత్రుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల వైఖరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.
- వైసీపీ సభ్యులు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండానే జీతాలు తీసుకుంటున్నారని ఆయన విమర్శించారు. మిగతా 2లో

## వెల్దుర్తి గంగమ్మ దేవాలయం సమీపంలో అగ్ని ప్రమాదం




**వెల్దుర్తి, మార్చి 05, (సీమకిరణం న్యూస్) :** వెల్దుర్తి గంగమ్మ దేవాలయం సమీపంలో గురువారం అగ్నిప్రమాదం సంభవించింది మెహబూబ్ భాష అనే రైతుకు చెందిన గడ్డివాము మంటల్లో పూర్తిగా కాలిపోయింది వేసవి తీవ్రతతో సమీపంలోని కంపచెట్లలో మొదలైన మంటలు గడ్డివామికి అంటుకుని వేగంగా వ్యాపించాయి. గడ్డివాముతో పాటు అక్కడ నిల్వ ఉంచిన వ్యవసాయ సామాగ్రి కూడా అగ్నికి ఆహుతైంది. సమాచారం అందుకున్న వెంటనే డోన్ అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు ఈ ఘటనలో సుమారు రూ.40 వేల మేర నష్టం వాటిల్లినట్లు అగ్నిమాపక అధికారి రంగస్వామి గౌడ్ తెలిపారు. సిబ్బంది రాజశేఖర్, రవీంద్ర, రంగ, రాజు సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

## ముగిసిన ఉస్తాద్ బాబా గ్రంథ మహోత్సవం



**ఏఎస్ పేట, మార్చ్ 05, (సీమకిరణం న్యూస్) :** ఏఎస్ పేట మండల కేంద్రంలో వెలసి ఉన్న హజరత్ మిర్జా మహమ్మద్ హుస్సేన్ బేగ్ ఉరఫ్ ఉస్తాద్ బాబా స్వాములవారి గంధ మహోత్సవం గురువారం తహలీల్ ఫాతిహాతో ముగింపు చేశారు. గత నాలుగు రోజుల నుండి గంతమహోత్సవం సందర్భంగా జరిగిన వివిధ కార్యక్రమాలు నేటితో ముగిశాయి. తహలీల్ ఫాతిహా సందర్భంగా ఉస్తాద్ బాబా దర్గాలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి నాతియా కలాం చదివి, ఖతమే ఖురాన్ పఠించి , ప్రత్యేక దువా చేసి, షిజరా చదివి, సలాములు పాడారు. అనంతరం స్వామి వారి సమాధికి గంధలేపనం చేసి భక్తులకు గంధ ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమాన్ని దర్గా సజ్జద నషిన్ అబ్బాస్ అలీ బేగ్, మేనేజ్మెంట్ ఎండి రహమత్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉస్తాద్ బాబా కుమారులు సాని సజ్జాదా నషిన్ హాఫీజ్ ఇబ్రహీం బేగ్, రహమతుల్లా బేగ్, ఆస్థాన నా తీయగాయకులు గులాం సంధాని భాష, ఎస్ జి ఎన్ ఫయాజ్ అహ్మద్ ఉస్తాద్ బాబా భక్త బృందం స్థానికులు శిష్యులు పాల్గొన్నారు.

## వంద శాతం చెత్త సేకరణలో ప్రజలే కీలకం

నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

489 మైక్రో పాకెట్ల పరిధిలో పారిశుద్ధ్య సిబ్బంది వివరాలు



**కర్నూలు ప్రతినిధి మార్చి 05 (సీమ కిరణం న్యూస్):** నగరంలో వంద శాతం చెత్త సేకరణ పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రజలు సైతం బాధ్యతగా తమ వంతు సహకారం అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, ఇంటింటి చెత్త సేకరణ, వాహనాల జీపీఎస్ ట్రాకింగ్, మరమ్మత్తుల అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరాన్ని గార్బేజ్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్తున్నామని, ఇందులో ప్రజల సహకారం ఎంతో కీలకమన్నారు. చెత్త సేకరణలో ఎలాంటి లోపం లేకుండా పారిశుద్ధ్య నిర్వహణలో పర్యవేక్షణ బాధ్యతలో ప్రజలు సైతం భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. నగరంలోని 489 మైక్రో ప్యాకెట్లు ఉండగా, తొలిదశగా 387 మైక్రో పాకెట్ల పరిధిలో గోడలపై పెయింటింగ్ రూపంలో పారిశుద్ధ్య సిబ్బంది వివరాలు రాయించే ప్రక్రియ పూర్తైందన్నారు. ప్రతి మైక్రో ప్యాకెట్ పరిధిలో ఒకచోట 5ఐ3 సైజులో సంబంధిత ఏరియా శానిటేషన్ వర్కర్, సెక్రటరీ, ఇన్స్పెక్టర్ వివరాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. వాటిని ప్రజలు తమ ఫోన్లలో ఫీడ్ చేసుకుని, పారిశుద్ధ్య సమస్యలపై వెంటనే పరిష్కారం పొందగలరని సూచించారు. కాన్ఫరెన్స్‌లో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, కార్యదర్శి నాగరాజు, డీఈఈ పవన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు సీఎం సభకు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే కోట్ల





**డోన్ టౌన్, ఫిబ్రవరి 05,(సీమ కిరణం న్యూస్):** మార్చి 9వ తేదీన డోన్ మండలం కొత్తబుర్జ గ్రామంలో నిర్వహించనున్న నూతన పట్టాదారుల పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేయనున్న నేపథ్యంలోఈ రోజు గురువారం డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణం మరియు మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరై కార్యక్రమ నిర్వహణ, ఏర్పాట్లు మరియు సమన్వయంపై కీలక సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన డోన్ నియోజకవర్గానికి ఎంతో ప్రాముఖ్యమైనదని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఘన విజయవంతం చేయడం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం నుంచి ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యేలా ముందస్తుగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.అలాగే సభా ప్రాంగణంలో పార్కింగ్, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, భద్రతా చర్యలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు బాధ్యతలను విభజించి అందరూ చురుకుగా పనిచేయాలనిఅన్నారు. ముఖ్యమంత్రి సభకు భారీ స్థాయిలో జనసందోహం సమీకరించి డోన్ నియోజకవర్గం శక్తిని చూపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

## మార్చి 16 నుండి ఏప్రిల్ 1 వ తేదీ వరకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ

ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు

ఒక్క అవాంఛనీయ సంఘటన జరగకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, లైటింగ్ వంటి వసతులన్నీ సక్రమంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి






**కర్నూలు ప్రతినిధి మార్చి 05 (సీమ కిరణం న్యూస్):** ఈ నెల 16 నుండి ఏప్రిల్ 1 వ తేదీ వరకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ లో ఎలాంటి పొరపాట్లు జరగకూడదని, ఒక్క అవాంఛనీయ సంఘటన కూడా జరగకుండా పకడ్బందీగా పరీక్షలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలన్నారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, విద్యార్థులు ఉదయం 9 గంటలకే సెంటర్లు చేరుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఇన్విజిలేటర్లు, విద్యార్థులు ఎవరూ పరీక్షా కేంద్రం లోపలికి ఫోన్లు తీసుకురాకూడదన్నారు. ఎగ్జామినేషన్ సెంటర్ లలో పాత సామాన్లు లేకుండా గదులను శుభ్రంగా ఉంచాలని, విశాలంగా, మంచి గాలి, వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు. పిల్లలు కింద కూర్చుని పరీక్షలు రాసే పరిస్థితి ఉండకూడదని, అన్ని సెంటర్ లలో బెంచీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిఇఒ ను ఆదేశించారు. కింద కూర్చుని పరీక్షలు రాసే పరిస్థితి ఉండకూడదని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని కలెక్టర్ ఆదేశించారు. గదుల బయట హాల్ టికెట్ నంబర్లు స్పష్టంగా, పెద్ద అక్షరాలతో కనిపించేలా ప్రింట్ తీసి అతికించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ మరియు సిట్టింగ్ స్క్వాడ్స్ తనిఖీల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు ఉండాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం దగ్గర 144 సెక?షన్ అమలు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద వంద మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ షాప్ సెంటర్లు మూయించే విధంగా చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. 34 పోలీస్ స్టేషన్ లను స్టోరేజ్ పాయింట్ లుగా గుర్తించడం జరిగిందని, పరీక్ష సమయం పూర్తి కాగానే ఆన్సర్ షీట్ లు పోస్టాఫీస్ కి చేరే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డిఈఓ సుధాకర్ మాట్లాడుతూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో రెగ్యులర్ కింద 33,796, ప్రైవేట్ కింద 1975 విద్యార్థులు మొత్తం 35,771 మంది హాజరు కానున్నారన్నారు. 160 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 8 కేంద్రాలను సమస్యాత్మక పరీక్ష కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని కలెక్టర్ కు వివరించారు. సమావేశంలో డి ఎమ్ హెచ్ ఓ డా.భాస్కర్ రాజు, డి పి ఓ భాస్కర్, డిటిసి శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే లో మెరుగైన ఫలితాలు సాధించాలి


జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి




**కర్నూలు ప్రతినిధి మార్చి 05 (సీమ కిరణం న్యూస్):** స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే లో గత ఏడాది వచ్చిన ర్యాంక్ కంటే ఈసారి మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో స్వచ్ఛ సర్వేక్షణ్ మార్గదర్శకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ లో నిర్దేశించిన 10 ఇండికేటర్ లలో భాగంగా విజిబుల్ క్లీన్లినెస్, శానిటేషన్, సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్, పారిశుధ్య సౌకర్యాలు (ఆక్సిస్ టు శానిటేషన్ ), వాటర్ మేనేజ్మెంట్, ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ తదితర అంశాలను వంద శాతం సాధించాలని ప కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. పట్టణాలు, కర్నూలు నగరం లో శానిటేషన్ ను మరింత మెరుగుపరచాలన్నారు. ప్రతి దుకాణం వద్ద తడి మరియు పొడి చెత్త కోసం రెండు వేర్వేరు డబ్బాలను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఇంటింటి చెత్త సేకరణ వంద శాతం జరిగేలా చూడాలన్నారు. ఫుట్‌పాత్ మరమ్మతులు, పట్టణ సుందరీకరణ పనులలో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగి రెడ్డి, ఆదోని మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్, గూడూరు మున్సిపల్ కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 8 వ తేదీన జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, మార్చి 5(సీమ కిరణం న్యూస్):** మార్చి 8 వ తేదీన జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో మహిళా దినోత్సవ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పారిశ్రామిక వేత్తలు, వివిధ రంగాల్లో విజయాలు సాధించిన మహిళలకు ప్రశంసా పత్రాలు అందచేసి సన్మానించాలన్నారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖలకు లబ్ధిదారులైన మహిళలకు యూనిట్ల ఏర్పాటు, రుణాల మంజూరుకు సంబంధించి మెగా చెక్ అందచేయాలన్నారు. లక్ష మంది లక్షాధికారుల్లో భాగంగా జిల్లాలో 3 వేల మంది మహిళా వ్యాపార వేత్తలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించి ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మార్చి 8 వ తేదీన ఆదోని లో వన్ స్టాప్ సెంటర్ ను ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభం చేస్తారని తెలిపారు. అలాగే నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ కింద ఎమ్మిగనూరు లో సెర్ప్ కింద మంజూరైన చేనేత క్లస్టర్ ను ముఖ్యమంత్రి వర్చువల్ విధానం లో ప్రారంభిస్తారన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, జిల్లాలో మహిళా దినోత్సవ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశం లో డిఆర్డిఏ పిడి రమణారెడ్డి మెప్మా పిడి శ్రీనివాసులు ఐసిడిఎస్ పిడి విజయ, ఇండస్ట్రీస్ జిఎం అశోక్ కుమార్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులసీదేవి పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భారీ అథ్లెటిక్స్ లీగ్ నిర్వహణ




**గుంటూరు, మార్చి5 (సీమ కిరణం న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భారీ అథ్లెటిక్ ఈవెంట్స్ నిర్వహించనున్నామని మై భారత్ గుంటూరు జిల్లా ఉపసంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి అన్నారు. భారత ప్రభుత్వ,కేంద్ర యువజన వ్యవహారాల క్రీడా మంత్రిత్వ శాఖ,మై భారత్ కేంద్ర, గుంటూరు స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ఈపోటీల ద్వారా క్రీడలలో మహిళా భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు ఈనెల 7 వ తేదీ ఉదయం 8 గంటలకు బీ ఆర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు విలేకరుల సమావేశంలో గురువారం తెలిపారు. ఈసందర్భముగా .. కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ దేశంలో 250 ప్రదేశాలలో ఈవెంట్లు నిర్వహించబడతాయని, అలాగే గుంటూరు జిల్లా పరిధిలో బి ఆర్ స్టేడియం నందు నిర్వహించనున్న పోటీలలో అండర్-13, 13-18 సంవత్సరాలు,18 ప్లస్ విభాగాలలో అథ్లెటిక్స్ (100 మీ,200 మీ,400 మీ) ఈవెంట్లు జరగనున్నాయని, విద్యార్థినిలు, యువతులు వారి ఏజ్ గ్రూప్లో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.దేశ వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జరగనున్న ఈపోటీలాలలో ఒకే రోజు రికార్డు స్థాయిలో 2,50,000 మంది మహిళలు పాల్గొంటారని అంచనా వేస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ పఠాన్ ఆఫ్రోజ్ ఖాన్, ఖేలో ఇండియా నోడల్ ఆఫీసర్ ఏం నాగ దుర్గ, మై భారత్ అకౌంట్స్ అండ్ ప్రోగ్రామ్ అసిస్టెంట్ పృథ్వీ పాల్గొన్నారు.

